# చిల్లిగవ్వ



మాసిన గడ్డంతోను, ధూళి పట్టిన బట్టలతోను దారిద్ర్యం ఉట్టిపడుతున్న ఒక వ్యక్తిని చూసి శ్రీ శివపతిగారు గతుక్కుమన్నారు. అరికాలి మంట నెత్తికెక్కింది. ఆ దరిద్రుణ్ణి పలకరిస్తే తమ ప్రతిష్ఠకే భంగం కలుగుతుందని [illegible] ఆయన ఇల్లు చేరుకున్నారు,

“ఏమే శ్రీమతీ! మా అన్నయ్య వచ్చాడా? ఇప్పుడేమి గాని వచ్చాడా?” అంటూ అర్ధాంగి మీద విరుచుకు పడ్డారు.

శ్రీమతి శివపతి భర్తగారి కోపం ప్రత్యుత్తరం కాదేమో. సంవత్సరం కిందట ఇల్లు విడిచిపోయిన [illegible] దర్శనం ఇచ్చి, అంతర్ధానమైన తన అన్న [illegible] [illegible] ప్రత్యక్షం అవ్వడంతో కొంత సంతోషం కలిగింది.

“అన్నయ్యా? పదేండ్ల కిందట ఒకసారి అకస్మాత్తుగా వచ్చి, నిమిషమే ఉండి వెళ్ళిపోయావు. ఆరే మళ్ళ ఇంతకాలం ఎక్కడికి పోయావో? ఏం చేస్తున్నావో? [illegible]

అధికమైన ఏ శక్తి కి రక్తిలోనుంచే జనిస్తుంది. భగవంతుడు ఉన్నాడనే నమ్మకం నాస్తికానికి దారితీసినట్లు. ఒక స్థితిలో ఈ రెండూ ఒకటే మరి. తెలుసుకొనడానికి మాత్రం అగ్ని పరీక్షకు నిలబడవలసి వస్తుంది.

---

ముఖం చూద్దామన్న కోరికతో కళ్ళు కాయలు కాచేటట్టు ఎంత చూస్తున్నానో నా అంతరాత్మకే ఎరుక. కళ్ళెదుటికి రాకపోతే నిరాశ చేసుకుని ఊరుకున్నాను. ఏమన్నా దేమిటండీ మీకు ఎక్కడైనా? మనింటికి వస్తున్నాడా?'' ఆత్రంగా భర్త జవాబుకోసం ముఖం లోకి చూసింది శ్రీమతి శ్రీదేవి.

శ్రీపతిగారు నిరసనగా అన్నారు: ''ఎక్కడో ఏమిటి? ఈ ఊళ్ళోనే! ఉదయం బజారునుండి తిరిగి వస్తూంటే ఏదో కెఫే దగ్గిర కనబడ్డాడు. రిక్షావాడిలా వేషం తానూ! ఎవరో అనుకున్నాను. తేరి పరిశీలించి చూద్దును—మీ అన్నయ్య పటుప్రతశాయి! ఏం, అలా మాసిన గడ్డంతోను, ధూళి పట్టిన బట్టల తోను ఇక్కడా అక్కడా బేవారసుగా తిరక్కపోతే, చక్కగా క్షవరం చేయించుకుని స్నానం చేసి మనల కలవకూడదూ ఏదో? నలుగురూ నవ్వుతారన్న సిగ్గైనా ఉండనక్కర్లా? అవునయ్యా! అతని కక్కర్లేదు; మరి నా మాటు? కాస్త ఫురానా తరగతికి చెందిన మనిషి ఎవరైనా చూసి 'ఈయనేనండీ మేజిస్ట్రేట్ శ్రీపతిగారి బావమరిది!' అని అంటే నా తల ఎగిరి పోదూ? డామిట్! మీ నాన్నతో సంబంధం చేసి, మీ నాన్న నాకుడికి ఉరి తగిలించి, బంగాళాఖాతంలో తోసి పారేశాడు! ఛీ! ఇదే నీకు చెబుతున్నా, మీ అన్నయ్యకి నువ్వు బుద్ధి చెప్పి తీరాలి!''

శ్రీదేవి మనస్సు గతుక్కుమంది. ''నేనా? నేనేం చెప్పేదండీ నాకంటే పెద్దవాడైన అన్నయ్యకి! అసలు చెప్పడానికి మానడానికీ అన్నయ్య ఓసారైనా ఇక్కడికి వస్తేనా? ఒకవేళ వచ్చాడనే అనుకోండి. చెబుతాను. నామాటవంతం కొద్దీ విన్నాడనే అనుకోండి. విని ఏం ప్రయోజనం? ఆచరణలో పెట్టగలిగితే కదా? పెదవాడు, దురదృష్టజీవి. అంతకన్నా అసమర్థుడూ పిరికివాడూ ఈ ప్రపంచంలో లేడు. వాడి చేతిలో చిల్లిగవ్వ లేనట్టే మనసులో కోరికలు కూడా లేవు. వదినా బిడ్డలూ పోయాక అతను దాదాపు ఒక సన్యాసి లాగే తిరుగుతున్నాడు. అదంతా ఒకరకం పిచ్చితనం అప్పటినుండి అతన్ని ఆవరించింది. పోనిద్దురూ వాడి గొడవ మీ కెందుకు? మాసిన గడ్డంతో తిరిగితే మీకేం, దుమ్ముకొట్టిన బట్టలతో తిరిగితే మీకేం? చేత చిల్లిగవ్వ లేనప్పుడే ఎంత మనిషైనా సంకుచితంగా, అతి పేలవంగా వ్యవహరిస్తాడు. అన్నయ్య నేటి బతుకూ అంతే! అయితే శుష్కించి పోయాడేమి టండీ?'' అని భర్త మాటలు పక్కకు నెట్టేసి అన్నగారి ఆరోగ్య పరిస్థితి పరామర్శించింది శ్రీదేవి.

''శుష్కించిపోక ఆరోగ్యంగా ఎలా ఉంటాడను కున్నావు మతిలేని దానివి! మతి ననుసరించే గతి! డబ్బు సమార్జనకి లోబడితే పర్యవసానం ఇలానే ఉంటుంది. చేతిలో చిల్లిగవ్వ లేదని దేవురించే బదులు, నౌకరీ చేసుకోకూడదూ? పనికి రానంటుందా చేతిలో ధనం ఉంటే?'' అని భుగభుగలాడారు శ్రీపతిగారు.

''ఎందుకు పనికి రానంటుందీ? కానీ, అన్నయ్య డబ్బుకోసం ఆందోళన పడుతున్నట్టు అగుపించడు. ఎవరికోసం ఆర్జించాలి చెప్పండి! భార్య కోసమా? బిడ్డల కోసమా? తల్లిదండ్రులలా, అన్నదమ్ములూ లేనప్పుడు ఆర్జిస్తేనేం లేకపోతేనేం? ఎవరిని సుఖ పెట్టాలి చెప్పండి! తిండి పోయేవారినా?''

''తిండి పోయేవారిని సుఖపెట్టమని నేను మాత్రం అన్నానా? నేను అనేదల్లా గౌరవంగా, దర్జాగా ఎందుకు బతకకూడదూ అని. నా బావమరిది అనిపించుకునే వ్యక్తి, తన చేతల ఫలితంగా నాకు తీరని అవమానం తెచ్చి పెడుతూంటే చూసి సహించను! తెలిసిందా?''

''సరే, అన్నయ్య కనిపిస్తే చెప్పమని సింహాద్రికి కబురు చేసాను. మీరు భోజనానికి లేవండి!'' సర్ది చెప్పింది శ్రీదేవి.

* * * *

శ్రీదేవి తన అన్న పటుప్రతశాయి దురదృష్టపు బతుకు పొడుగూటు స్మృతికి తెచ్చుకుని వ్యథపడ సాగింది. అన్నయ్య అలా అయిపోడానికి కారణం వాడి పాపం కాదు, తను చేసుకున్న పాపం! కాకపోతే తల్లి దండ్రులూ, భార్యా, బిడ్డలూ వరసగా ఒకరి తరవాత ఒకరు మరణించాలా? దానితో నిరుత్సాహి అయి ఇల్లూ, వాకిలీ, నౌకరీ సైతం విడిచిపెట్టి దేశదిమ్మరి అయి పోయాడు. అతను ఇప్పుడు నిర్లిప్తుడూ, నిష్పక్షపాతీ. స్వార్థం అన్నది ఏ కోశానా లేదు. నిర్వృతి, నిర్లజ్జా పెనవేసుకుని ఉన్నాయి. వయసు కూడా ముదరడం వల్ల ఇంక ఏపని చెయ్యడానికి ఓపిక చాలదు. ఆర్జన శక్తి అసలే శూన్యం. అందుకే ఇక్కడికీ అక్కడికీ బంధువులఇళ్లకూ పోయి, నామమాత్రంగా కొన్నాళ్ళుండి తరలి పోతూంటాడు. ఉత్త తిండి కోసం! ఎన్నాళ్ళున్నా బరువుగా మాత్రం నిలిచి ఉండడు. తన శక్తి కొద్దీ చేత నైన పని మనస్ఫూర్తిగా చేసి తీరతాడు. అయితే, వాడు ఏరాత్రికో చెప్పకుండా వెళ్లిపోవడం చూసి, దొంగ కింద ప్రచారం చేస్తారు. అంతేకాని వాడి దీనావస్థ ఎట్టిదో గుర్తించరు. శక్తి ఉడిగిన ఈ వయసులో వీరింట్లో వారింట్లో, వారి వారి దూషణలన్నీ భరిస్తూ తల ఎత్తక ఊడిగం చేసుకుని జీవిస్తూంటాడు. ఆయన తన వద్దకు వచ్చి తనతోపాటే కష్టమో సుఖమో అనుభవిస్తే బావుండునని అనుకుంది శ్రీదేవి.

''సింహాద్రీ!'' పిలిచింది.

''ఏం తల్లీ?''

''అన్నయ్య అగుపడ్డాడా, సింహాద్రీ, ఎక్కడైనా?''


''లేదు తల్లీ! ఊరంతా గాలించి చూశాము. అన్నయ్యగారి జాడ ఎక్కడా లేదు. బజారులో, పార్కులో అన్నిచోట్లా వెదికాను.''

''ఎప్పుడూ అన్నయ్య ఇలానే చేస్తున్నాడు, సింహాద్రీ! చెల్లెలు ఒకతె ఇక్కడ ఉందన్నమాటే మరిచిపోయాడు.

బులుసు జీ ప్రకాష్


# జాప్పీ పాకెట్ రేడియో

జపాన్‌వారిచే కనుగొనబడిన జేబు రేడియో. పెద్ద రేడియోవలె పలుకుతుంది. అన్ని




ట్రాన్సిస్టర్లు, లౌడ్ స్పీకర్లు గ్యారంటీ, జపాన్ తయారీ. నడుస్తూ సంగీతం వినండి. ప్రపంచంలో ప్రతి స్టేషను స్పష్టంగా వినబడేటట్లు గ్యారంటీ. వాడడానికి, వినడానికి సిద్ధంగా సప్లయి చేయబడుతున్నది. టార్చిసెల్సుతో పనిచేస్తుంది. చిన్నది. తేలికైనది. మూడు సంవత్సరముల గ్యారంటీ. TP-88 వెల: రు. 35/—వి.పి.పి. చార్జీలు రు. 4/— రేడియోకేసు రు. 5/—.

**INDUSCO (WAP-68)**
**Phaphala, Aligarh**



# నేటర్ రాకింగ్ స్ప్రేయర్



పొగాకు మొక్కలు, మిర్చి, తేయాకు కాఫీ పొదలపై చక్కగా చిమ్ముటకు తగినది. చాల తేలికయినది ఈనాడు అనేకులు కోరుకునే స్ప్రేయర్.


తయారు చేయువారు:

అమెరికన్ స్ప్రింగ్ & ప్రెస్సింగ్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్,
మలాడ్, బొంబే—64.

ఆంధ్రకు ఏజెంటు:

శ్రీరామా కార్పొరేషన్

| | |
|---|---|
| పి.బి. 31 | పి. బి. 303 |
| రాజమండ్రి. | విజయవాడ-2 |
| (ఫోన్ 423 & 9) | (ఫోన్ 598) |








# చిల్లిగవ్వ

నాలుగు ఏళ్లయింది. మేనల్లుడు ఒకడు పుట్టి పెరుగుతున్నాడు కదా? అభం వాణ్ణి చూడడానికైనా ఓసారి ఈ దిక్కు రారు. ఏం, ఒక్కరోజు, కాకపోతే ఒక్కపూట ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుని వెళ్ళకూడదూ? ఎవరు వద్దన్నారు గనక."

"ఆగ్రహించుకున్నారేమిటండీ అన్నయ్యగారు? మరి ఇంత దూరం వచ్చి ఇక్కడికి రారు ఎందుచేత? ఏమిటో తల్లీ! ఇప్పటి లోకమే వేరు. ఈ బంధువులెవరూ బంధువులు కారు. అభిమానం చూపేవారే ఆత్మ బంధువులు! ఈనాటి అత్తింటికీ, పుట్టింటికీ అట్టే తేడా లేదంటే నమ్మండి! ఆడపిల్లకి రెండూ రెండు చెరసాలలే!"

"లేదు, సింహాద్రీ! అలా అనుకోడం పొరబాటు. అన్నయ్యకి నామీద అభిమానం లేదని నేనెన్నడు అనుకోను. పైగా నేనంటే వాడికెంతో వాత్సల్యం. నామేలు కోసం ప్రాణాలు త్యాగం చెయ్యవలసి వస్తే చేసే వ్యక్తి వాడు ఒక్కడే! అయితేనేం, కొన్నాళ్ళనుండి వాడి దినాలు బాగాలేవు. మనస్సు స్థిమితం చెడి, పిచ్చివాడై పోయాడు. ఆ పిచ్చి తగ్గేవరకూ అలా నడవవలసిందే కాలం! తగ్గే సూచనలు కూడా కనిపించవు, సింహాద్రీ! ఏం చెయ్యమంటావు?"

"ఆయనకేం పిచ్చమ్మా పిచ్చితల్లీ! ఎందులోని మనిషిలో ఉందంటారా పిచ్చితనం? మాటల్లో ఉందంటారా? ఎంత గౌరవంగా మాట్లాడతారు! ఎంత మనసిచ్చి మాట్లాడతారు! ఉన్న లోపమల్లా ఒక్కటే, ఆయన వేషం! ఎందుకో అందరిలా శృంగారంగా పైకి కనబడరు. నిజానికి అన్నయ్యగారంత బుద్ధిమంతుణ్ణి నేనెక్కడా చూడ్లేదు తల్లీ!"

"ఈసారి ఎక్కడున్నా కనిపిస్తే నచ్చజెప్పి తప్పకుండా తీసుకురా, సింహాద్రీ! నీకు పుణ్యం ఉంటుంది!" ప్రాధేయపడ్డది మైథిలీదేవి.

"తప్పకుండా అలాగే తల్లీ!" అంటూ నిష్క్రమించాడు సింహాద్రి.

* * *

మైథిలీపతిగారు ఆఫీసునుంచి తిరిగివచ్చారు. ఇవాళ మరీ చిటపటగా.

"నిజం చెప్పు, మైథిలీ! మీ అన్నయ్యకి మళ్ళీ బుద్ధి చెప్పినట్టేనా?" అన్నారు.

"నిన్న సింహాద్రిచేత కబురు పంపించాను ఒక్కసారి చూసి పోవలసిందని. ఆ మాటకు బదులు చెప్పలేదు. వాణ్ణి గురించి మీరు మరేం ఆందోళన చెందకండి. నౌకరీ చూసుకుంటే చూసుకుంటాడు; లేకపోతే మానతాడు. అనుభవించేది మీరా? తనా? వంటయి గంట సేపయింది. కాళ్ళు కడుక్కోండి. వడ్డిస్తాను." సమాధానపరిచింది మైథిలీదేవి.

"వద్దన! ఏం వడ్డిస్తావు? నాకొక్క మెతుకు కూడా సయించడం లేదు, మీ అన్నయ్య అవకతవక పనులు చూస్తుంటే. అవమానంతో దహించుకుపోతూంది గుండె! నీకేం, మీ అన్నయ్యకేం? సిగ్గూ ఒడియపా లేకుండా సంచరిస్తారు. మధ్య తలెత్తుకు తిరగలేక బాధపడుతున్నది నేను! ఏం చేశాడో చూశావా?

చెప్పడానికి సిగ్గేస్తూంది!" స్వరం తగ్గిస్తూ అన్నారు వ్యాఘ్రపతిగారు.

"ఏం చేశాడండీ?" అన్నది ఆదుర్దాగా వ్యాఘ్రదేవి.

"ఏం చేశాడా? ఒక ఉద్యోగం చేస్తున్నాడులే కాఫీ క్లబ్బులో! ఫలహారాల సర్వింగ్ అంతా తనదే! ఆ ఆకార వేషానికి తోడు సరియైన ఉద్యోగమే దొరికింది!" గేలి చేశారు వ్యాఘ్రపతిగారు. "నువ్వు కూడా అక్కడికే పోయి నౌకరీ కుదుర్చుకుంటే అత్యుత్తమంగా ఉంటుంది. నువ్వు పిండి రుబ్బుతావు. ఫలహారాలు చేస్తావు. వాటిని మీ అప్పయ్య అందిస్తూంటాడు. ఇక ఆ ఖ్యాతికి ఏ కొదవాలేదు. గానీ, గొప్ప దావరించారు. పట్టి కంపరగాడిదలు!"

"కాఫీక్లబ్బులోనా? ఫలహారాలు సర్వు చేస్తున్నాడా అప్పయ్య!" చోద్యమూ, అవమానమూ ద్యోతకమయ్యాయి వ్యాఘ్రదేవి మాటల్లో. "అట్లుకానివ్వండి. అంతకుమించి ఏం ఉద్యోగం చెయ్యడానికి తప్పేనా రున్నారు గనుక! నాలుగోఫారం పరీక్షయినా ప్యాసైనా వెళ్ళాడో లేదో? ఎక్కడున్నాడో సంతోషించాలి. ఆయిత్యప్పు ప్రయత్నం మాత్రం ఏం లాభం చెప్పండి! ఏది చెయ్యడానికైనా ఏమీ కూడా మిగిలిపోయిందా! బుద్ధి పటిమ చాలదు. పోషించుకోవాలా పొట్ట? దానికేదో ఒక నౌకరీ! కాఫీక్లబ్బులోనో, కోమటి దుకాణంలోనో ఎక్కడో ఓ చోటు. . . ."

"న్యాయం, సమర్థించడానికి చెప్పలేని ఒకత్తెవు ఉన్నావు. పోయి, పీఛులు కూడా ఊడవమను. ఇంత కన్నా ఎక్కువే లభిస్తుంది జీతం!"

"బలాగా మాట్లాడేస్తారు కాని, పీఛులు తుడుస్తారటండీ ఎంత దరిద్రుడైనా! మొదట మీరు చెప్పిందే బుద్ధి. సరేమరా నౌకరీ చేస్తే కాని, వట్టి కాదన్నారు. వాడి అటు మనసు అటు బతుకుతున్నాడను కోరు. అభిమానం, ఆత్మ ఖ్యాతి అని మిడిసిపడ్తారు. ఆఖరికి మీరు చెప్పినట్లు చేసినా అదీ ఒక నేరం కింద పరిగ జేస్తున్నారు. ఎవరి మనస్తత్త్వం వారిది. ఒకరి పరిస్థితులు ఇంకొకరికి అర్థం కావు. ఈ సందర్భంలో నోరు మెదపకుండా ఉండడమే శ్రేయస్కరంలా ఉంది."

"ఇప్పటికి నీ తెలివి పూర్తి అయిందా? ఇంక ఆపు!" కసిగా అన్నారు వ్యాఘ్రపతిగారు. "నౌకరీ అంటే చేసుకోమన్నాను గాని కాఫీక్లబ్బులోను, కోమటి దుకాణాలలోను చేసుకోమన్నానా? ఆపాటి జ్ఞానం మీ అప్పయ్యకి ఎందుకు లేకుండా? నాకు కావలసింది నా గౌరవం మర్యాద!"

"పోనీండి, జరిగిన విషయాలు ఆలోచించి మాట్లాడుకుందాం. ముందు భోజనానికి లేవండి." ఎవరో ఒకరు వెళ్ళి తగ్గిలేదని పేచీ పడ్డారని సర్దుకుంది వ్యాఘ్రదేవి.

మరునాడు వ్యాఘ్రపతిగారు కోర్టుకు వెళ్ళిపోయిన తరవాత సింహాద్రి వచ్చి వటపత్రశాయి, సత్రంలో జ్వరంతో తీవ్రంగా పడి ఉన్నాడనే వార్త తీసుకు వచ్చాడు. నిలుచున్న పళంగా సింహాద్రి సహాయంతో జట్కాబండిమీద బయలుదేరింది వ్యాఘ్రదేవి.

"ఇంకెంత దూరం, సింహాద్రీ, సత్రం? ఎప్పటికి రాదేం? నా మనస్సు ఏమిటో ఆందోళనగా ఉంది. జ్వరంతో ఎంత బాధ పడిపోతున్నాడో అప్పయ్య! తీవ్రంగా ఉందేమిటి, సింహాద్రీ, జ్వరం? పిచ్చిమనిషి, కాకపోతే జ్వరంతో అక్కడ బాధపడడం ఎందుకో అనాథ లాగ ఒంటరిగా! సత్రాన్ని వేగంగా పరిగెత్తించమనవూ? దిగి, అప్పయ్య ముఖం చూసేదాకా నాకు ఆందోళన తగ్గదు."

"అదిగోనమ్మా అదిగో సత్రం! ఆ మలుపు తిరిగితే మర్రిచెట్టు కిందనే ఉంది. ఇంకెంతసేపు, క్షణంలో అక్కడికి చేరతాం!" అంటూ జట్కాబండివాణ్ణి తొందరపెట్టాడు సింహాద్రి.

సత్రం దగ్గర జట్కా ఆగింది. వ్యాఘ్రదేవీ, సింహాద్రీ సత్రంలో అడుగు పెట్టారు.

"ఈ సత్రంలో అప్పయ్య ఎక్కడ, సింహాద్రీ? ఎటు పోవాలో తెలియకుండా ఉంది" అంది వ్యాఘ్రదేవి


## పాపాలలో ఆనెలు

పాదాలలో ఆనెలు, కండలు పెరిగి, వ్రేళ్ళు పొరలకు పోయి పాదము నేలపై పెట్టలేక బాధపడు వారు పై పూతగా వాడినచో శ్రేష్ఠంతో సహా ఆనెలు పోగొట్టు సంజీవి వేజ పౌడరు ఖర్చులతో రు. 5-50 న. పై.

కాకోళ్ళ చికిత్సకు ప్రత్యేకమైనగిండిరు. 1-50
తెలుగు హిందీ స్వయంశిక్ష రు. 4-50
తెలుగు ఆంగ్ల భాషాబోధిని రు. 5-00

పోస్టు ఖర్చులు ప్రత్యేకము.

ప్రభ అండ్ కో
3. మలయపెరుమాళ్ వీధి, మద్రాసు-1




## ఆస్తుల అమ్మకము


గుంతకల్లునందు రైల్వే స్టేషనుకు చాల సమీపంలో దిగువ తెల్పిన ఆస్తులు అమ్మకమునకు కలవు: (1) మద్రాసు టెర్రేస్‌తో బంగళా— స్థలవైశాల్యం 1 ఎకరం 93 సెంట్లు. (2) 2.96 ఎకరముల ఖాళీ స్థలంతో మరొక బంగళా. (3) 10.61 ఎకరముల ఖాళీస్థలం. (4) ఆఫీసు గదులు, గోడౌన్ వగైరాతో 10.61 ఎకరముల స్థలం.

ఇతరవివరములకు దయచేసి దిగువ అడ్రసుకు వ్రాయండి :

మెస్సర్స్. రాలిస్ ఇండియా లిమిటెడ్,
320, లింగిచెట్టి వీధి,
పో.బా.నం. 153 (జి.పి.ఓ.) మద్రాసు—1.

అంతకంతకెక్కువమంది గృహిణులు
ఆనందంగా వంటచేసుకునేందుకు
కాల్ గాస్ వాడుతున్నారు





కాల్‌గాస్‌ను వంటింట్లో పెట్టుకుని వంటపని ఎంత ఆనందంగా ఉండగలదో తెలుసుకోనండి. కాల్ గాస్ ఉపయోగించడం తేలిక...క్షణంలో వెలుగుతుంది...తక్షణమే వేడినిచ్చి మీ వంట కాలాన్ని గంటలకొద్దీ తగ్గిస్తుంది...ఇది పొడిమి అయినదికూడా...కాల్ గాస్ శుభ్రమైనది...మసి ఉండదు...పొగరాదు...ఉదుకు కష్టపు తోముకోటం ఉండదు.

కాల్ గాస్ భద్రమైనది

కాల్ గాస్ మీకు భద్రమైన ఉక్కు సిలెండర్లలో ప్రత్యేకమైన కాపుదల టోపీలతో చేరుతుంది. ఇవి లీకేజ్‌ని, తప్పువాడకాన్ని లేకుండా చేస్తాయి.

ఇంటిదగర బట్వాడా చేసే
సౌకర్యం ఉంది.

A CALTEX PRODUCT

సోల్ డిస్ట్రిబ్యూటర్: ఈస్ట్ కోస్ట్ గాస్ కంపెనీ

48/9/5, కో-ఆపరేటివ్ కాలనీ, ద్వారకానగర్, విశాఖపట్నం—4. ఫోన్ : 3516.
కనమెరా ఎనెక్స్, మౌంట్‌రోడ్డు, మద్రాసు—2. ఫోన్ : 83428.

ఏజెంట్లు ఉన్నచోట్లు: విశాఖపట్నం • మద్రాసు • విజయవాడ • కాకినాడ • ఏలూరు • గుంటూరు • కడప • రాజమండ్రి • నెల్లూరు • గూడూరు (నెల్లూరు జిల్లా) • తిరుపతి • బరంపురం • పాలకొల్లు • విజయనగరం • మచిలీపట్నం • కాట్పాడి • సేలం • పుదుచ్చేరి • ఒంగోలు • దుర్గ్ • వరంగల్ • కాంచీపురం • భువనేశ్వర్.


## చిల్లిగవ్వ

దేవి గాభరాగా.

"అటు కాదు తల్లీ! ఇటు! ఇటు! ఇలా నడిచిపోవాలి. ఆ పడుకున్న మనిషి అన్నయ్యగారేనమ్మా!" అన్నాడు సింహాద్రి.

"అన్నయ్యేనా?" అన్నది మైథిలీదేవి ఆశ్చర్యంగా. "అలా నేలపై దొర్లుతున్నాడేం, సింహాద్రీ? కప్పుకోడానికి దుప్పటి కూడా ఉన్నట్టు లేదేవి"

ధర్మసత్రంలోని అనాధులికి మంచాలు దొరకవని మైథిలీదేవికి తెలియదు పాపం! దుప్పట్లు ఎవరిస్తారు? వీరంతా పొట్టకు తిండిలేని దరిద్రులే! ఈ ఎముకలు కొరికే చలిలో చినిగిన గుడ్డలు కట్టుకుని మాత్రమే ఇంతమంది అభాగ్యులూ బాధపడుతున్నారు. వీరిని ఎవ్వరూ చూసేవారే లేరు ఈ కైపెక్కిన ప్రపంచంలో!

"అన్నయ్యా" అని మెల్లిగా పిలిచింది మైథిలీదేవి.

జవాబు లేదు.

"అన్నయ్యా!!" అని మరి కాస్త గొంతుక హెచ్చించింది మైథిలి.

అయినా ప్రత్యుత్తరం లేదు.

"ఇదేం, సింహాద్రీ, పిలిస్తే పలకడు! అబ్బ! ఎంత జ్వరం కాస్తూందో? ఒళ్ళు సలసలా మరిగిపోతూంది. స్పృహ తప్పిపోయాడంటావా అన్నయ్య? ఏం జబ్బో ఏమిటో, నాకు రాకూడదూ?" కన్నీరు కార్చింది మైథిలీదేవి.

"గాభరా పడకండమ్మా! నేచూసి చెబుతాను ఉండండి. అబ్బే! ఊపిరి బాగా విడుస్తున్నారే! ఏమీ లేదు తల్లీ! జ్వరం తీవ్రతకొద్దీ అన్నయ్యగారు కాస్త స్పృహ తప్పినట్లున్నారు. ఇంటికి తీసుకుపోయి, తగిన ఉపచారాలు చేస్తే ఆయనకే తెలివి వస్తుంది" అని మైథిలీదేవిని ఓదార్చాడు సింహాద్రి.

జట్కావాడి చేయూతతో మెల్లిగా ఇంటికి చేరవేశారు పటుపత్రశాయిని.

* * * *

ఎడతెరిపి లేకుండా కాలింగ్ బెల్ మోగించారు మైథిలీపతిగారు.

"వచ్చా, బాబయ్యా, వచ్చా! ఏం సెలవు?"

"మైథిలి ఏదిరా? ఏం చేస్తూంది? గంటసేపై బెల్లు వాయిస్తూంటే ఒక్కరూ పలకరేం రాస్కెల్సు! చెవులు తాళాలు వేసుకు పోయాయా?"

"పిలిచారుటండీ?" అంటూ ప్రవేశించింది మైథిలీదేవి.

"నిన్ను చంపేస్తాను, జాగ్రత్త! వాడేడీ? వాణ్ణి కూడా కాల్చి పారేస్తాను! ఎక్కడున్నాడు మీ అన్నయ్య? నన్ను ప్రాణాలతో బతకనిస్తారా లేదా? మీలాగే అడుక్కు తినమంటారా? దరిద్రులు పోగయ్యారు నా యింట్లో!" ఎప్పటిలాగే మండి పడ్డారు మైథిలీపతిగారు.

"చెప్పకూడదుటండీ ఏం అవాంతరం సంభవించిందో? ఏం జరిగింది?" అంది మైథిలీదేవి.

"ఎక్కడికి వెళ్ళాడో అది ముందు చెప్పు. తరవాత ఆయన లీలలువిందువుగాని! నువ్వేనా, కాఫీ పంపించింది? ఎందుచేత పంపించావు? ఎవరిచేత పంపించావు?"

మధ్యలో సింహాద్రి జోక్యం చేసుకుంటూ—"తప్పు నాదండీ బాబయ్యా! నన్ను మీరు కొరత వెయ్యండి. నేను తేలేకపోయాను బావా కాఫీ. నాకింటి దాని పురిటి సమయం బాబూ! అర్జెంటుగా వెళ్ళవలసి వచ్చింది. నన్ను దావగొట్టండి బాబయ్యా మీ మనసు శాంతిస్తుంది!" అన్నాడు.

"ఏమిట్రా ఆ అరుపు! ఏమిటా నస్సు మిస్టరీలు? గెటవుట్! ముందు నువ్వు లేచిపోతావా లేదా?" అంటూ భార్యవైపు తిరిగి, "మైథిలీ! ఏమాలోచిస్తున్నావేం? విషయం కట్టు వేయించుకున్నావా లేదా? కాఫీ ఎవరిచేత పంపించావంటా? అడుగుతున్నది నిన్నే!" అని అడిగారు మైథిలీపతిగారు.

"ఎవరిచేతనూ పంపించలేదండీ! అన్నయ్యే తానే.. వ్యయంగా....నేను ఎంత బతిమాలుతున్నా వినక ఫ్లాస్కులో పోసి ఉంచిన కాఫీ పట్టుకుని తిన్నగా ఆఫీసుకే బయలుదేరి పోయాడు. 'ఏం చెల్లీ! బావకి నే కాఫీ తీసుకు వెళితే తప్పా? ఆ మాత్రం పనికి నే తగనా?' అంటూ గబగబా మెట్లు దిగి క్షణంలో అదృశ్యుడై పోయాడు. వాడికి పుట్టింటే బుద్ధి! ఒకరు చెబితే వినే రకం అయితే కాపురం చేసేవాడే? అంతా సవ్యంగానే నడిచి ఉండేది" అన్నది మైథిలీదేవి.

"సవ్యంగా వచ్చే జన్మలో నడుస్తుందిలే! ఈ జన్మకు ఇదే రీతి! దేవుడు మనల్ని మనుషులుగా పుట్టిస్తాడు. మనం గాడిదలం అయిపోతామంటే అందుకు అతనిదా బాధ్యత? ఇంతకీ బుద్ధి పెడతల పట్టినట్టు కు[illegible]వరణ పరిజ్ఞానం ఉండక ఊడిపోయిందేమి? వీధి వెంబడి ఫ్లాస్కు పట్టుకుని ఈ దొరగారు నడిచి వెళుతూంటే ఎంతమంది పన్నెరిగిన పెద్ద మనుషుల్లో ఎంతమంది నవ్వుకున్నారో లెక్కేం కావాలి? నా పేరూ ఆ ప్రతిష్ఠ అంతా?

"ఆఫీసులో నేను పని చేసుకుంటూంటే, ఒయ్యారంగా చిన్న చిన్న అడుగులు వేసుకుంటూ, నా దగ్గరికి వచ్చాడయ్యా..... ఎంతో భయపడుతున్నవాడిలాగే! మాసిన గడ్డం, జేబులు చిరిగిన గుడ్డలూ, తైలసంస్కారం లేని తలా, చేతిలో ఫ్లాస్కూ—ఇంక లడిగేదేముంది? అన్నీ పక్కగా కుదిరాయి. మరి మేజిస్ట్రేటుగారి బావమరిది కదూ, చూడడమే ఉమ్మి పొయ్యాలనిపిస్తుంది?

"అప్పటికే నేనో పెద్ద పోలీసాఫీసరుతో మాట్లాడుతున్నాను. అదైనా చూడవద్దా? వీడి తెలియని వాళ్లకి తెలియనే తెలియదు. గనకనైనా ఆ కాఫీ ఏదో నా మొహాన కొట్టేసి, కిమ్మనకుండా ఏకంగా అవతలికి పోరాదా? అబ్బే! అలా చేస్తే మా అన్నయ్య! టేబిల్ దాకా వచ్చి 'బావా కాఫీ!' అంటూ నా ముందర పెట్టాడు. అరగంటసేపు కదలకుండా నిలుచున్నాడు. ఆ దృశ్యం చూసేసరికి నాగుండె నీరయిపోయింది. గూబ గుయ్యిమనేటట్లు కొడదామనుకున్నాను గాని, నహా అక్కడ తెలిసి అన్నా నాకే అవఖ్యాతి! లేకపోతే, మైథిలీ, ఈ పూటకి మీ అన్నయ్య పరమపద సోపానమార్గం పట్టేవాడు!"

"బాబోయ్! అటువంటి అపశకునపు మాటలాడకండి! అన్నయ్య ఒకటి తలిచి కాఫీ తెస్తే, మీరు మరొక విధంగా భావించుకుంటున్నారు. సింహాద్రి, తన ఇంట్లో నానా గందరగోళంగా ఉందని వెళ్ళి పోతూంటే విని, వేళకి కాఫీ లేక మీరేం బాధపడతారో అని, ఎంత వద్దని బతిమాలినా వినక, స్వయంగా కాఫీ పట్టుకు వచ్చాడు. మీకు అపఖ్యాతి తెద్దామని వచ్చాడా? ఆ ఉద్దేశ్యమే వాడికి లేదండీ! కోపగించుకోక, కొద్దిగా ఆలోచించండి, మీకే తెలుస్తుంది అన్నయ్య సౌజన్యం!" అని భర్తను బతిమాలింది మైథిలీదేవి.

అంతలోనే గాభరాగా పరిగెత్తుకు వచ్చాడు సింహాద్రి.

"బాబయ్యా! బావగారండీ! ఉమ పెద్దబావగారు! పటుపట్టతలాయనారే! వీధిలో నడుచుకుంటూ వస్తూంటే ప్రమాదం! కారు కింద పడ్డారండీ! ఒళ్ళంతా రక్తమయం! చేతిలో ఫ్లాస్కు చితికిపోయిందండీ! ప్రాణాలు పోతున్నాయి! పదండి—తొందరగా!!" అని ఏడుస్తూ అంటూండగా అందరూ వీధివైపు పరుగు తీశారు. ★

# మయసభ

(6 వ పేజీ తరువాయి)

కలవాళ్ళే, మీరు నాకొక సహాయం చేసిపెట్టాలి."

"అయ్యో రామ! అమాత్రం సహాయం చేయలేకపోతే ఎలా? మేము మాత్రం గడిచి గట్టెక్కామా? కాని, ఉద్యోగమాత్రం..." నసిగాడు.

"సరే, నెలాఖరుని నాకు తెలియదూ? అడిగాను. మా పెద్దవాడు పి. యు. సి. తప్పి ఊరికే తిరుగుతున్నాడు. కాబట్టి, మీ బావమరిది శ్రీనివాసరావు గారితో చెప్పి వాణ్ణి ఆ జిల్లా పరిషత్తులో క్లార్కుగా వేయించమని? పుణ్యం ఉంటుంది వాడు పదిరాళ్లు సంపాదిస్తే."

నచ్చి వెలర్నాయు గొంతులో నసవంత పలికింది!

"శేషాద్రిగారూ, మావాడికి నిజంగా అంత పలుకుబడి ఉందంటారా? మీ పిచ్చిగాని. ఆ గాడిద... ఏవో పలుకుబడి నాయకుల వెంట తిరుగుతూ వాడేదో పెద్ద 'ఇద'లు పోయాడని అనుకోండి!"

"అప్పుడే మీరు పొరబడుతున్నారు. రోజులు వాళ్ళవి. ఒప్పుకోండి. మీరు చూస్తూండగా కలెక్టరుగారితో కలిసి వెళుతున్నాడా?"

అంగీకారసూచకంగా తలూపాడు.

"దేనికయినా, దమ్మిడీ ఖర్చు లేకుండా, దబ్బు ప్రథమం. ఆ సరోజమ్మ పుణ్యమా అని అన్నీ అమిరాయి. మన లాంటి చిన్న చిన్న కుటుంబాల్లో ఈ విధంగా జరిగితే అందరు వేలెత్తి చూపెయ్యక పోయారా? ఏది చేసినా, పెద్దవాళ్లకు చెల్లుతుంది. ఆవేళ మీవాడు దావాలో ఎందుకు తలిగాడో, కీలకం ఇప్పటికయినా అర్థమయిందా? దానికి వెనక, ముందు ఎవరు లేరు."

"కాని, దానికి ఈ కరుస్సులో ఇదేం పోలిక? మావాడివన్నీ ఓ లెంపకాయ తిన్న కేసులాంటివి."

"ఏమన్నా మీరు అమాయకులు! కాని, మొత్తానికి అలాంటి కాసుపేటువు ఉండటం అదృష్టమే. మీరు ఏమంటున్నారో నాకు తెలియదు.

అటు అంతా తిరిగిపోయేదాకా అంటే, ఇటు రైలుకట్ట దాటి, దాకట్టులోనుండి దూరిపోతే, సరిపోదూ?" ఇంక ఓపికలేక కూలబడిపోయాడు.

"ఒక అడుగు దూరమయినా, మంచివారితో నడవాలి."

"సింగిల్ ఎం. రండి." ఇద్దరూ, చెప్పులు వదిలేసిని నిర్లక్ష్యంగానూ, లోపలికి వెళ్ళి కూర్చుని, బాగా తృప్తిగా సిగరెట్ తీసి కాల్చి, కట్టు దిగి, ఇద్దరు కుర్చీల మధ్యగా దూరి, తాపీగా పడ్డారు.

"సరే, నేను పెద్దబజారుమీదుగా వస్తా. వంద దండ కూపన్ కొత్తది ఇష్యూ చేస్తున్నారు. ఇంత వరకు లభించలేదు, గతిలేదు!" కోదండరామయ్యగారు అన్నారు.

"అలాగే. మళ్ళీ దర్బారు ఎప్పుడు వస్తుందో కను క్కోండి. మరి నేను చెప్పిన విషయం. ఇవాళ భోజనాలు అయ్యాక శ్రీనివాసరావుగారి ఇంటికి వెళదాం. ఏమంటారు?" దిక్కులు చూశాడు కోదండరామయ్యగారు. గుటకమింగి సమాధానం చెప్పడానికి ఉద్యుక్తుడయ్యాడు.

"అదికాదండీ. నేనొకటి చెబుతాను, మీరేమీ అనుకోకపోతే. ఇలాంటి నీతి నిజాయితీలేని పెథంలో నేను మాట్లాడనండి. గుట్టుచప్పుడుగా దేవుడు ఇచ్చినంత లోనే కాలం వెళ్ళదీసుకోవడమే నా సిద్ధాంతం. ఎప్పుడు వరకు ఎందుకు? మూడేళ్ళనాడు రావలసింది నా ప్రమోషన్."

"ఇటుపక్కకి రండి! ఈ లారీలవాళ్ళు కళ్ళు మూసుకుని నడుపుతారు. నేను చెప్పేదికూడా అదేనండీ. మీరంతా జూనియర్లకు సూపరింటెండెంటు ప్రమోషన్ ఇచ్చారే? ఎలా? రికమండేషన్. అంతే! సీనియారిటీ ప్రకారం ఇస్తున్నారా? మీ శ్రీనివాసరావుగారు తలుచుకుంటే చిటికెలో పని."

"సరే. నా విషయం వదిలెయ్యండి. మీ అబ్బాయి విషయం ఎలా చెప్పాలా అనుకుంటూ, ఇంటి వరకు వచ్చి ఆగి పోయాను."

"ఆ. రామలక్ష్మమ్మగారున్నారా ఆ పని అవుతుంది. మీరంతా, ఏది అయినా పరువుగలవాళ్ళు. కాని, మీ తోబుట్టువు. మాట చెప్పలేనివాళ్ళు. ఏమి అయితే మాత్రం పెద్ద మనిషి అయిన మీరు చెప్పాలని చెప్పండి."

"సరే, అలాగే. భోజనాలు అయ్యాక వస్తాలెండి." కోదండరామయ్య పెద్దబజారువైపు వెళ్ళిపోయాడు. శేషాద్రి మరొకసారి ఇంటివైపు తిరిగి, సంతృప్తితో బయలుదేరాడు.

* * * *

రెండవరోజు రామలక్ష్మమ్మగారు రిక్షా దిగింది. నేల ఒడుదుడుకుల త్రోవ దాటింది. అనువైన చిన్న బంగళా. పూలమొక్కలతో నిండిన చక్కని రంగుల పువ్వులు, క్రోటన్ మొక్కలు, కుర్చీలు,

(తరువాయి 64 వ పేజీలో)